## రైతులకు ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలి

- ఎన్నారై విభాగం వ్యవస్థాపక అధ్యక్షుడు కూర్మాచలం

హైదరాబాద్, ఆగస్టు15 (నమస్తే తెలంగాణ): రైతులను మోసగించిన సీఎం రేవంత్ రెడ్డి వారికి క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ ఎన్నారై విభాగం వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కూర్మాచలం డిమాండ్ చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావును రాజీనామా చేయాలంటూ సీఎం రేవంత్‌రెడ్డి చిల్లర విమర్శలు చేశారని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో డిసెంబర్ 9 నాడే రుణమాఫీ చేస్తానని మాటిచ్చి, ఆ తర్వాత 100 రోజుల్లోగా అంటూ హామీ ఇచ్చి, మళ్లీ ఆగస్టు15 వరకు చేస్తామని రేవంత్‌రెడ్డి రైతులను మోసం చేశారని విమర్శించారు. రాజీనామా హరీశ్‌రావుకు కొత్త కాదని, రైతులకిచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసి సవాల్‌ను స్వీకరించాలని, గారడీ చేసి తప్పుదోవ పట్టిస్తామనుకుంటే రాబోయే రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

భరత్ (ఫైల్)

బోథ్, ఆగస్టు 15 : అప్పుల బాధతో ఓ రైతు పురుగులు మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదిలాబాద్ జిల్లాలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం.. బోథ్ మండలం సాకెర కకు చెందిన జాదవ్ భరత్ (50)కు మూడున్నర ఎకరాలు ఉన్నది. ఇద్దరి కూతుళ్ల పెండ్లిళ్లతోపాటు పంటకు చేసిన అప్పులు తీర్చలేక మనస్తాపానికి గురరై గురువారం తన పొలంలో పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు చేను వద్దకు వెళ్లి చూసేసరికి స్పృహ తప్పి పడిపోయాడు. వెంటనే బోథ్ ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆయన భార్య విజయబాయి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆవేశంతో రంకెలేస్తే అబద్ధాలు నిజాలైపోవు!

మొదటిపేజీ తరువాయి...

ఆంధ్రప్రదేశ్ చరిత్రలో కానీ, తెలంగాణ చరిత్రలోనూ రేవంత్‌రెడ్డిలా దిగజారిన, దిక్కుమాలిన సీఎం ఇంకెవరూ ఉండరని ఉదహరించారు. అబద్ధం కూడా సిగ్గుపడి మూసీలో దూకి ఆత్మహత్య చేసుకునేలా రేవంత్‌రెడ్డి ప్రవర్తన ఉన్నదని ధ్వజమెత్తారు. దేవుళ్ల మీద ఒట్లు పెట్టుకొని కూడా మాట మీద నిలబడక పోగా, నిస్సిగ్గుగా బీఆర్ఎస్‌పై, తనపై అవాకులు చెవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు సోనియాగాంధీ పుట్టిన రోజు కానుకగా డిసెంబర్ 9 నాటికి రూ.40 వేల కోట్ల రైతు రుణమాఫీ ఏకకాలంలో చేస్తానని చెప్పింది రేవంత్‌రెడ్డేనని.. అది నెరవేర్చలేక పార్లమెంట్ ఎన్నికల ముందు మరో నాట కానికి తెరలేపారని, ఆగస్టు 15 వరకు రూ.31వేల కోట్లు మాఫీ చేస్తానని అన్నారని వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికల నుంచి పార్లమెంట్ ఎన్నికల సమయానికి రూ.9 వేల కోట్లను కోతపెట్టిన చరిత్ర రేవంత్‌రెడ్డిది అని నిప్పులు చెరిగారు. అప్పటికీ ప్రజలు నమ్మటం లేదని ఏ ఊరికిపోతే ఆ ఊరి దేవుడిపై ఒట్లు పెట్టాడని గుర్తుచేశారు. సోనియా గాంధీ మీద ఒట్టుపెట్టినా, దేవుళ్ల మీద ఒట్టుపెట్టినా 'అబద్ధమే నా లక్షణం. మోసమే నా విధానం. మాట తప్పడమే నా నైజం' అనే రీతిలో నగ్నంగా తన నిజసర్వరూపాన్ని మరోసారి రేవంత్‌రెడ్డి నిరూపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోసం చేసినట్టు తెలిసిపోయాక ఎవరు రాజీనామా చేయాలి? ఏటిలో దుంకి ఎవరు చావాలి? అని ప్రశ్నించారు.

### కేసీఆర్ హయాంలో మొదటి దశకే రూ.17 వేల కోట్లు

కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ సర్కారు మొదటి దఫాలో 35 లక్షల మంది రైతులకు రూ.1 లక్ష రుణమాఫీ చేశామని, అప్పుడు రూ.17 వేల కోట్లు అయ్యిందని హరీశ్‌రావు గుర్తుచేశారు. అదే, కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తే 22 లక్షల మంది రైతులే ఉంటారా? వారికి రూ.17,869 కోట్లు మాత్రమే అవుతాయా? అని ప్రశ్నించారు.

### దేవుడా.. రేవంత్ తప్పులు తెలంగాణకు శాపంగా మారొద్దు

'రేవంత్‌రెడ్డి నువ్వు రైతు ద్రోహానికి మాత్రమే కాదు, దైవ ద్రోహానికీ పాల్పడ్డావు' అనే విషయాన్ని విస్మరించకూడదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. సీఎంగా ఉండి దేవుళ్ల మీద ఒట్టుపెట్టి మాట తప్పి చేసిన అపచారానికి వెంటనే ప్రాయశ్చిత్తం చేసుకోవాలని సీఎంకు సూచించారు. రేవంత్‌రెడ్డికి వికారమే తప్ప సంస్కారం లేదని విమర్శించారు. సీఎం స్థాయిలో రేవంత్ మాట తప్పినందుకు ఆ దేవుళ్లు తెలంగాణ మీద ఎక్కడ ఆగ్రహిస్తారోనని ఆవేదన వ్యక్తంచేశారు. రేవంత్‌రెడ్డి చేసిన పాపఫలితం ప్రజలకు ఎక్కడ శాపంగా మారుతుందోనని ఆందోళన వ్యక్తంచేశారు. రేవంత్ చేసిన తప్పులకు, దైవ ద్రోహానికి తెలంగాణపై ఆగ్రహించవద్దని ముక్కోటి దేవుళ్లను వేడుకున్నారు. రేవంత్‌రెడ్డి ఏ దేవుళ్ల మీద ఒట్టు పెట్టి మాట తప్పాడో.. ఆ దేవాలయాలకు త్వరలో తాను స్వయంగా వెళ్లి దేవుళ్లను ప్రార్థిస్తానని పేర్కొన్నారు.

# రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలకోరు!

- రైతులనే కాదు దేవుళ్లనూ మోసం చేసిండు
- అరకొర రుణమాఫీతో అబద్ధాల మాటలు
- వేముల ప్రశాంత్‌రెడ్డి ధ్వజం

హైదరాబాద్, ఆగస్టు 15 (నమస్తే తెలంగాణ): సీఎం రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాల కోరు అని, రైతులనే కాదు దేవుళ్లను కూడా మోసం చేస్తున్నాడని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ధ్వజమెత్తారు. డిసెంబర్ 9నే రైతులందరికీ ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తానన్న ఆయన మళ్లీ 100 రోజుల్లో చేస్తానన్నాడని అప్పుడూ చేయలేదని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలోని దేవుళ్లందరిపై ప్రమాణం చేసి ఆగస్టు 15లోపు రైతులందరికీ రూ.31 వేల కోట్లతో రెండు లక్షల చొప్పున రుణమాఫీని ఏకకాలంలో చేస్తానని చేయలేదని ఆరోపించారు. ఇప్పటివరకు కేవలం రూ.17,934 కోట్లు మాత్రమే మాఫీ చేశారని, 36 లక్షల మంది రైతులుంటే కేవలం 22 లక్షల మందికే రుణమాఫీ చేస్తూ రైతులనే కాదు దేవుళ్లనూ మోసం చేశాడని ధ్వజమెత్తారు. రుణమాఫీపై మాజీ మంత్రి హరీశ్‌రావు చాలెంజ్ విసిరితేనే ఆ మేరకు అమలు చేశారని పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీలు, 13 హామీలు ఆగస్టు 15లోపు అమలు చేస్తే రాజీనామా చేస్తానని నాడు హరీశ్‌రావు ప్రకటించారని గుర్తుచేశారు. ఆరు గ్యారెంటీలు, 13 హామీలు, రుణమాఫీని అమలు చేయకుండానే దబాయిస్తున్నాడని, నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నాడని విమర్శించారు. రైతులకు అరకొర రుణమాఫీ చేసి అబద్ధపు మాటలు మాట్లాడుతున్నాడంటూ విమర్శించారు. రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని, లేకుంటే రేవంత్‌కు దేవుళ్లు, ప్రజలు, రైతులు తగిన శాస్తి చేస్తారని హెచ్చరించారు.

### రేవంతే ముక్కునేలకు రాయాలి: ఓయూ జేఏసీ చైర్మన్ కరాటే రాజునాయక్

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డే తన పదవికి రాజీనామా చేసి అమరవీరుల స్థూపం వద్ద ముక్కు నేలకు రాయాలని ఓయూ జేఏసీ చైర్మన్ కరాటే రాజునాయక్ డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆరు గ్యారెంటీల్లో భాగమైన 420 హామీలను 100 రోజుల్లో అమలు చేస్తామని ప్రగల్భాలు పలికిన రేవంత్‌రెడ్డి సీఎం పదవికి అనర్హుడని గురువారం ఒక ప్రకటనలో ఆరోపించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు సవాల్‌కు స్పందించి, ఆగస్టు 15 నాటికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ సహా ప్రజలకు ఇచ్చిన ఇతర అన్ని హామీలను అమలు చేస్తానని గత పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రగల్భాలు పలికి ఇప్పుడు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు మోసం చేసినట్టేనని తెలిపారు.

### హరీశ్‌రావుపై సీఎం వ్యాఖ్యలు సిగ్గుచేటు: బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ సతీశ్‌రెడ్డి

రుణమాఫీ విషయంలో మాజీ మంత్రి హరీశ్‌రావును ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు సిగ్గుచేటని బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ సతీశ్‌రెడ్డి ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్నాననే విషయం మరిచిన రేవంత్‌రెడ్డి ఓ బజారు వ్యక్తిలా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. పంద్రాగస్టులోపు ఆరు గ్యారెంటీల అమలు, రైతులందరికీ రుణమాఫీ చేస్తే తాను రాజీనామా చేస్తానని హరీశ్‌రావు స్పీకర్‌కు రాసిన లేఖలో స్పష్టం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. దేవుళ్లందరి మీద ఒట్టుపెట్టి మాట తప్పింది రేవంత్‌రెడ్డేనని తెలిపారు. రూ.31 వేల కోట్లను ఆగస్టు 15లోపు మాఫీ చేస్తానని చెప్పి కేవలం రూ.18 వేల కోట్లతో సరిపెట్టి దానికే ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావును విమర్శించే నైతిక హక్కులేదని పేర్కొన్నారు. ఏట్లో దూకాల్సింది హరీశ్‌రావు కాదని, మాట తప్పినందుకు రేవంతే దూకాలని డిమాండ్ చేశారు.

# రుణమాఫీ పూర్తిచేశాం

- 2 లక్షల్లోపు రుణాల కోసం 18 వేలకోట్లు జమ
- నిరుద్యోగులకు ఇక ఏటా 60 వేల ఉద్యోగాలు
- రెండేండ్లలో సీతారామ ప్రాజెక్టు పూర్తిచేస్తాం
- సవాలుకు కట్టుబడి హరీశ్‌రావు రాజీనామా చేయాలి
- వైరా బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ఖమ్మం, ఆగస్టు 15 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ములకలపల్లి/అశ్వాపురం/కొణిజర్ల: రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ పూర్తిచేశామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా భద్రాద్రి జిల్లా ములకలపల్లి మండలం పూసుగూడెం వద్ద నిర్మించిన రెండో పంపుహౌస్‌ను గురువారం ప్రారంభించారు. అనంతరం ఖమ్మం జిల్లా వైరాలో రూ.2 లక్షల రుణమాఫీని ప్రారంభించి మాట్లాడారు. రూ.2 లక్షల రైతుల రుణమాఫీకి సంబంధించి రూ.18 వేల కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నట్టు తెలిపారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో రైతులకు రూ. 2 లక్షల్లోపు రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ ప్రకటించిన ప్రకారం అర్హులందరికీ రుణమాఫీ చేశామని వివరించారు. సీతారామ ప్రాజెక్టును 2026 ఆగస్టు 15 నాటికి పూర్తి చేస్తామని చెప్పారు. ఖమ్మం జిల్లా ప్రజలకు మున్నేరు నుంచి తాగునీటిని అందించేందుకు మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ వద్ద 15 టీఎంసీల సామర్థ్యంతో వీరభద్రుడి రిజర్వాయర్ నిర్మిస్తామని ప్రకటించారు. ఇప్పటికే 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని, ఇకపై ఏటా 60 వేల ఉద్యోగాలు ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు తెలిపారు.

### హరీశ్ రాజీనామా చెయ్

ఆగస్టు 15 నాటికి రుణమాఫీ పూర్తిచేస్తే శాసన సభ్యత్వానికి రాజీనామా చేస్తానని సవాలు విసిరిన హరీశ్‌రావు వెంటనే రాజీనామా చేయాలని రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రం నుంచి 8 మంది ఎంపీలు గెలిచినా ఈ రాష్ట్రానికి బీజేపీ గాడిద గుడ్డు ఇచ్చిందని విమర్శించారు. సీతారామ సహా ఎస్ఎల్‌బీసీ, పాలమూరు ఎత్తిపోతల పథకాలను పూర్తి చేసే బాధ్యత తమదేనని పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం నాడే ప్రాజెక్టును ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.

### అభివృద్ధిపై చర్చకు సిద్ధం

అశ్వాపురం మండలం బీజీ కొత్తూరు వద్ద తొలి పంపుహౌస్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ములకలపల్లి మండలం కమలాపురం వద్ద మూడో పంపుహౌస్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టులతోపాటు ఏ ప్రభుత్వ హయాంలో ఎంత అభివృద్ధి జరిగిందో చర్చించాలన్న బీఆర్ఎస్ సవాళ్లకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

### వామపక్ష నాయకుల నిరసన

భద్రాద్రి జిల్లాకు చెందిన సీతారామ ప్రాజెక్టు సాగునీటిని తొలుత ఈ జిల్లాకు ఇచ్చాకే ఇతర జిల్లాలకు తరలించాలని వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు. పోడు భూములకు పట్టాలలివ్వాలని కోరుతూ ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం గుబ్బగుర్తి అటవీ ప్రాంత రైతులు సీఎం సభలో నినాదాలు చేశారు. పట్టాలు ఇవ్వాలని నినాదాలు చేశారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. దీంతో వారు పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. తమ సమస్య సీఎం దృష్టికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ఐదు నిమిషాలే ఎత్తిపోసిన ఒకటో పంపుహౌస్

*భద్రాద్రి జిల్లాలోని సీతారామ ప్రాజెక్టులో ముఖ్యమంత్రి, మంత్రులు గురువారం ప్రారంభించిన పంపుహౌసుల్లో ఒకటి కేవలం ఐదు నిమిషాలు మాత్రమే గోదావరి నీటిని ఎత్తిపోసింది. మిగతా రెండు గంటకు పైగానే నీటిని లిఫ్ట్ చేశాయి. సీతారామ ప్రాజెక్టు ఎత్తిపోతల పథకంలో తొలుత భద్రాద్రి జిల్లా అశ్వాపురం మండలం బీజీ కొత్తూరు వద్ద ఒకటో పంపుహౌస్‌ను మంత్రి కోమటిరెడ్డి ప్రారంభించారు. ఇది కేవలం ఐదు నిమిషాలు మాత్రమే గోదావరి నీటిని ఎత్తిపోసి ఆ తరువాత ఆగిపోయింది. పూసుగూడెం, కమలాపురం పంపుహౌస్‌లు మాత్రం గంటకు పైగానే నీటిని ఎత్తిపోశాయి.*

బీఆర్ఎస్ భద్రాద్రి జిల్లా కార్యాలయం వద్ద ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావును అరెస్టు చేస్తున్న పోలీసులు

# బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేల అరెస్టు

రేగా, హరిప్రియను పీఎస్‌కు తరలించిన భద్రాద్రి పోలీసులు

పోలీసుల వాహనాన్ని అడ్డుకున్న పార్టీ శ్రేణులు.. స్వల్ప ఉద్రిక్తత

కొత్తగూడెం అర్బన్, ఆగస్టు 15: సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనను పురస్కరించుకొని పినపాక, ఇల్లెందు మాజీ ఎమ్మెల్యేలు రేగా కాంతారావు, హరిప్రియ సహా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులను భద్రాద్రి జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. భద్రాద్రి జిల్లాలోని పినపాక నియోజకవర్గంలో కేసీఆర్ నిర్మించిన సీతారామ ప్రాజెక్టు నీళ్లను పినపాక, ఇల్లెందు నియోజకవర్గాలకు ఇవ్వకుండా ఖమ్మం జిల్లా మంత్రులు వారి నియోజకవర్గాలకు తరలించుకు వెళ్తుండటాన్ని నిరసిస్తూ రేగా కాంతారావు, హరిప్రియ గురువారం ఆందోళనకు పిలుపునిచ్చారు. భద్రాద్రి జిల్లా ములకలపల్లి మండలం పూసుగూడెం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించే సీతారామ ప్రాజెక్టు రెండో పంపుహౌస్ ప్రారంభోత్సవాన్ని బీఆర్ఎస్ నేతలు అడ్డుకుంటారనే ఆలోచనతో భద్రాద్రి జిల్లా పోలీసులు గురువారం వీరిని ముందస్తు అరెస్టు చేశారు. బీఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడిగా ఉన్న రేగా కాంతారావు.. జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో గురువారం ఉదయం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం పార్టీ కార్యాలయం నుంచి బయటకు వస్తున్న రేగా కాంతారావు, హరిప్రియ సహా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. ఎందుకు అరెస్టు చేస్తున్నారో చెప్పాలంటూ డీఎస్పీ రెహమాన్‌ను ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో నిరసన చేసే హక్కు లేదా అంటూ నిలదీశారు. అయినప్పటికీ వారి మాటలను పోలీసులు పట్టించుకోకుండా బలవంతంగా అరెస్టు చేశారు. హరిప్రియను మహిళా పోలీసులు ముందుకు నెట్టేసి మరీ పోలీసు వాహనంలోకి ఎక్కించారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు, నాయకుల అరెస్టుకు నిరసనగా పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పోలీసుల వాహనాలకు అడ్డుగా నిలబడి ఆందోళన వ్యక్తంచేశారు. దీంతో పార్టీ కార్యాలయం వద్ద కొంత ఉద్రిక్తత నెలకొన్నది. కార్యకర్తలను పోలీసులు నెట్టేసి మాజీ ఎమ్మెల్యేలను, బీఆర్ఎస్ నేతలను కొత్తగూడెం వన్ టౌన్, సుజాతనగర్ పోలీసుస్టేషన్లకు తరలించారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ సీతాలక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేందర్, చుంచుపల్లి మాజీ ఎంపీపీ శాంతి, నాయకులు రాజశేఖర్, భాస్కర్‌రావు, అనుదీప్, తపస్వి, గిరిబాబు, సత్యనారాయణ, కృష్ణ, లక్ష్మణ్, రమణ, నరసింహారావు, రామారావు, రవి ఉన్నారు.

### ఇల్లెందులో న్యూడెమోక్రసీ నేతల అరెస్టు

ఇల్లెందు రూరల్ : సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఇల్లెందు ఏజెన్సీకి ఇవ్వకుండా మైదాన ప్రాంతాలకు తరలించుకుపోతుండటాన్ని నిరసిస్తూ సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నేతలు భద్రాద్రి జిల్లా ఇల్లెందులో గురువారం ఆందోళన చేపట్టారు. పోలీసులు.. నిరసనకారులను అరెస్టు చేశారు. ఎన్డీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అవునూరి మధు సహా ఆ పార్టీ నేతలు తుపాకుల నాగేశ్వరరావు, కొక్కు సారంగపాణి, నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, తోడేటి నాగేశ్వరరావును అదుపులోకి తీసుకొని పోలీసు స్టేషన్‌కు తరలించారు.

ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియను నెట్టుకొని వెళ్తున్న మహిళా పోలీసులు

# రాష్ట్రానికి పట్టిన చీడ రేవంత్

- నోరు తెరిస్తే అబద్ధాలు, అవాస్తవాలే
- ఇంత అసభ్య సీఎం దేశంలోనే లేరు
- సీతారామకు7,400 కోట్లు ఖర్చుచేసింది కేసీఆర్ ప్రభుత్వమే
- 8 నెలల్లో రూ.75 కోట్ల నిధులతో ఏ ప్రాజెక్టు అయినా పూర్తయితదా?
- ప్రజలను మభ్యపెట్టడం కదరదు
- రుణమాఫీకి తొలుత 40 వేల కోట్లు అని చెప్పి చేసింది 17 వేలకోట్లే
- హరీశ్‌రావు నీ మెడలు వంచి రుణమాఫీ చేయించిండు
- రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఫైర్

తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, సబితాఇంద్రారెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి, టీఎస్ఎండీసీ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్

హైదరాబాద్, ఆగస్టు 15 (నమస్తే తెలంగాణ): తెలంగాణకు పట్టిన చీడ, పీడ సీఎం రేవంత్‌రెడ్డి అని బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆయన నోరు తెరిస్తే అబద్ధాలు, అవాస్తవాలేనని, ఇంత అసభ్య సీఎం దేశంలో మరొకరు లేరని విమర్శించారు. 30 వేల ఉద్యోగాలపై, సీతారామ ప్రాజెక్టుపై సీఎం, మంత్రులవి అన్ని అబద్ధాలేనని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో భాక్రానంగల్ ప్రాజెక్టు కట్టింది కాంగ్రెస్ అంటున్నారు.. అసలు తెలంగాణలో ఆ ప్రాజెక్టు ఉన్నదా? అని నిలదీశారు. సీఎం రేవంత్‌రెడ్డి పొద్దట్నుంచి అన్ని చోట్లా బూతులు మాట్లాడారని, ఆయన భాషను చూసి ప్రజలంతా సిగ్గుతో తలదించుకుంటున్నారని మండిపడ్డారు. అధికారులు కూడా సీఎం అబద్ధాలను చూసి సిగ్గుపడుతున్నారని ఫైరయ్యారు. తెలంగాణభవన్‌లో గురువారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సబితాఇంద్రారెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి, టీఎస్ఎండీసీ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. 10 లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలనే లక్ష్యంతో సీతారామప్రాజెక్టు పనులు మొదలుపెట్టింది.. పైసలు ఇచ్చింది.. నిర్మించింది కూడా కేసీఆర్ ప్రభుత్వమేనని స్పష్టంచేశారు. కానీ, రూ.75 కోట్లతో చిన్న చిన్న పనులు జరిపి ప్రాజెక్టు మొత్తం తామే కట్టామని కలరింగ్ ఇవ్వడమేమిటని రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. 9 నెలల్లో ప్రాజెక్టు పూర్తిచేస్తే అది వరల్డ్ రికార్డు అవుతుందని ఎద్దేవా చేశారు. సీతారామ మీరే కడితే మరి కొడంగల్ లిఫ్ట్ ప్రాజెక్టు పనుల్లో ఇప్పటి వరకు తట్టెడు మన్ను ఎందుకు తీయలేదు? అని నిలదీశారు. దుమ్ముగూడెం ప్రాజెక్టును కేసీఆర్ ఆపాలంటే ఆపారని సీఎం అబద్ధాలు చెప్తున్నారని, ఆ ప్రాజెక్టు మొదలుపెడితే ఖమ్మం జిల్లా దుమ్ము కొట్టుకుపోయేదని మండిపడ్డారు. కృష్ణా నీరు వర్షాలకు వచ్చింది తప్ప మంత్రులు తెచ్చివని కావని, తాము తెచ్చినట్టు చెప్పుకోవడానికి సిగ్గుండాలని మండిపడ్డారు. ప్రజలను మభ్యపెట్టాలని చూస్తే చెల్లదని స్పష్టంచేశారు.

> రూ.75 కోట్లతో చిన్న చిన్న పనులు జరిపి ప్రాజెక్టు మొత్తం తామే కట్టామని కలరింగ్ ఇవ్వడమేమిటి రేవంత్? 9 నెలల్లో ప్రాజెక్టు పూర్తిచేస్తే అది వరల్డ్ రికార్డు అవుతుంది. సీతారామ కాంగ్రెస్ సర్కారే కడితే మరి కొడంగల్ లిఫ్ట్ ప్రాజెక్టు పనుల్లో ఇప్పటివరకు తట్టెడు మన్ను ఎందుకు తీయలేదు? రైతు రుణమాఫీ రూ.2 లక్షలతోపాటు 100 రోజుల్లో ఆరు గ్యారెంటీల్లోని 13 హామీలను ఆగస్టు 15లోగా అమలుచేస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని హరీశ్‌రావు అసెంబ్లీ సాక్షిగా, అమరవీరుల స్థూపం సాక్షిగా ప్రకటించారు. కానీ ప్రభుత్వం సగం మంది రైతులకే రుణమాఫీ చేసింది. ఆరు గ్యారెంటీల్లోని కొన్ని హామీలే నెరవేర్చి హరీశ్‌రావును రాజీనామా కోరడం రేవంత్‌రెడ్డి దిగజారుడుతనానికి నిదర్శనం. - ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి

### రైతు రుణమాఫీపై సీఎంది పెద్దమోసం

రైతు రుణమాఫీపై సీఎం రేవంత్‌రెడ్డిది అతిపెద్ద మోసమని పల్లా విమర్శించారు. 'రాష్ట్రంలో 44 లక్షల మంది రైతుల రుణమాఫీకి రూ.40 వేల కోట్లు అవుతుందని తొలుత రేవంత్‌రెడ్డి చెప్పారు. ఆ తర్వాత రూ.31 వేల కోట్లు అన్నారు. ఇప్పుడు వేసింది రూ.17 వేల కోట్లు మాత్రమే' అని మండిపడ్డారు. నిబంధనల సాకుతో సగం మందిపైగా రైతులను తీసివేసి 22.34 లక్షల మంది (46 శాతం)కి మాత్రమే రుణమాఫీ చేసి రైతులను ఉద్ధరించినట్టు రేవంత్‌రెడ్డి ప్రగల్భాలు పలకడం తగదని హితవు పలికారు. రేవంత్‌రెడ్డి మీద నమ్మకం లేకే రుణమాఫీ సంబురాలకు రాహుల్‌గాంధీ రాలేదని ఎద్దేవా చేశారు. హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వ మెడలు వంచి రుణమాఫీ చేయించారని చెప్పారు. దేవుడి మీద ఒట్లు లేకపోతే తిట్లు అనేది సీఎం వైఖరిగా మారిందని మండిపడ్డారు. రైతు రుణమాఫీ రూ.2 లక్షలతోపాటు 100 రోజుల్లో ఆరు గ్యారెంటీల్లోని 13 హామీలను ఆగస్టు 15లోగా అమలుచేస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని హరీశ్‌రావు అసెంబ్లీ సాక్షిగా, అమరవీరుల స్థూపం సాక్షిగా ప్రకటించారని గుర్తుచేస్తూ ఆ నాటి రాజీనామా లేఖను మీడియాకు చూపించారు. సగం మంది రైతులకే రుణమాఫీ చేశారని, ఆరు గ్యారెంటీల్లోని కొన్ని హామీలే నెరవేర్చి హరీశ్‌రావును రాజీనామా కోరడం రేవంత్‌రెడ్డి దిగజారుడుతనానికి నిదర్శనమని ఫైరయ్యారు. 'హరీశ్‌రావు ఏడుసార్లు ఎమ్మెల్యే. ఉద్యమంలో రెండుసార్లు పదవికి రాజీనామా చేశారు. ఉద్యమంలో రేవంత్‌రెడ్డి ఎక్కడున్నారు?' అని నిలదీశారు. రేవంత్ భాషను పశువులు కూడా సహించవని, చిల్లర, చిచోరా భాషను మాట్లాడేందుకు తమకు సంస్కారం అడ్డు వస్తున్నదని అన్నారు. హరీశ్‌రావును తిడితే ఆకాశం మీద ఉమ్మి వేసినట్టేనని విమర్శించారు. ఉడత ఊపులకు భయపడబోమని చెప్పారు. ఇచ్చిన హామీలన్నీ అమలయ్యే దాకా సీఎంను వదిలిపెట్టబోమని బీఆర్ఎస్ పక్షాన నిలదీస్తూనే ఉంటామని హెచ్చరించారు.

### రుణమాఫీ అంకెల గారడీ: కొత్త ప్రభాకర్‌రెడ్డి

రుణమాఫీ ఓ అంకెల గారడీ అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి విమర్శించారు. హరీశ్‌రావును తిడితే సీఎం తప్పులు ఒప్పులు కావని హితవుపలిక